**Hall Ticket Number**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

**Q.B.No.** | 8 | 4 | 3 | 2 | 1 | 4 |

**Booklet Code : D**

**Marks : 100**
**Time : 120 minutes**

**3PT1**

Signature of the Candidate

Signature of the Invigilator

## అభ్యర్థికి సూచనలు

**(జవాబులు పూరించే ముందు దిగువ సూచనలను జాగ్రత్తగా పరిశీలించవలెను)**

1. ఈ ప్రశ్న పత్రముతో పాటుగా OMR జవాబు పత్రము విడిగా ఇవ్వబడును. జవాబులను గుర్తించటానికి మరియు అవసరమైన వివరాలను గురించి, దయచేసి OMR పత్రము మీద ఇవ్వబడిన సూచనలు చదువుకొని పాటించండి.
2. అభ్యర్థి తనకు యిచ్చిన OMR పత్రము మీద ముద్రించిన కోడ్ మరియు ప్రశ్నపత్రము కోడ్ ఒకటే అయినదో లేదో సరి చూసుకొనవలెను
3. **ప్రశ్న పత్రమును పేపరు సీలు చించి తెరిచిన వెంటనే మీరు సరి చూసుకోవలసినవి: (i) ప్రతి పేజీ మీద ఒకే బుక్‌లెట్ కోడ్ (A/B/C/D) (ii) ప్రశ్నల వరుస సంఖ్య (1-100), (iii) పేజీల సంఖ్య మరియు (iv) సరైన ప్రింటింగ్. ఏదైనా లోపము ఉన్నయెడల, పరీక్ష ప్రారంభించిన ఐదు నిమిషాల లోపల దయచేసి ఇన్విజిలేటర్‌కు తెలియపరచి అదే బుక్‌లెట్ కోడ్ గల మరొక ప్రశ్నాపత్రంను పొందగలరు.**
4. ఎలక్ట్రానిక్ పరికరాలు - సెల్‌ఫోన్, క్యాలిక్యులేటర్, వాచీలు మరియు మేథమెటికల్/Log Tables వంటివి పరీక్ష హాలు లోనికి అనుమతించబడవు.
5. **ఏ ప్రశ్నకైననూ ఇచ్చిన సమాధానము తప్పు అయినచో అట్టి ప్రతి ప్రశ్నకు ¼ మార్కులను పొందిన మార్కుల నుండి తగ్గించబడును.**
6. ప్రశ్నా పత్రములోని సంబంధిత ప్రశ్న సంఖ్యకు సరైన జవాబు లేదా అత్యంత ఖచ్చితమైన జవాబుకు అనుగుణంగా OMR పత్రములోని తగిన (1), (2), (3) లేదా (4) సర్కిల్స్‌ను పూర్తిగా నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో పూరించాలి. ఒకటి కంటే ఎక్కువ సర్కిల్స్‌ని పూరించిన యెడల అట్టి ప్రశ్నలను నిరాకరించబడును మరియు దీనిని తప్పు సమాధానముగా పరిగణిస్తారు.
7. ఎట్టి పరిస్థితులలోను ఒకసారి ఇచ్చిన సమాధానము మార్చుట నిషేధము.
8. చిత్తుపనిని ప్రశ్నా పత్రములో ప్రత్యేకముగా ఇచ్చిన స్థలమునందు మాత్రమే చేయవలెను.
9. పరీక్ష హాలు నుంచి బయటకు వెళ్లునప్పుడు OMR పత్రము మరియు ప్రశ్నాపత్రం బుక్‌లెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

**This Booklet consists of 13 Pages for 100 Questions + 2 Pages of Rough Work + 1 Title Page i.e. Total 16 Pages.**

## SPACE FOR ROUGH WORK

**3PT1** **Booklet Code D**

**Time : 2 Hours** **Marks : 100**

**Instructions :**

i) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు కలదు. ప్రతి తప్పు సమాధానానికి ¼ మార్కు తగ్గించబడును.

ii) దిగువ ఇచ్చిన ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానమును ఎన్నుకొని దానిని సూచించే అంకె **1, 2, 3** లేక **4** వేరుగా ఇచ్చిన OMR సమాధాన పత్రములో ప్రశ్న సంఖ్యకు ఎదురుగా గల సంబంధిత వృత్తమును నీలం లేదా నలుపు బాల్ పాయింట్ పెన్నుతో నింపవలెను.

---

1. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన రచయిత్రులు
   a) ఇల్లిందల సరస్వతీదేవి, జయప్రభ
   b) ఓల్గా, ముదిగంటి సుజాతారెడ్డి
   c) కాత్యాయినీ విద్మహే, కొలవెన్ను మలయవాసిని
   d) అబ్బూరిఛాయదేవి, మాలతీచందూర్
   (1) a (2) d
   (3) c (4) b

---

2. సరికాని జంటలను గుర్తించండి
   a) విశ్వనాథ రాసిన నాటకం వేనరాజు
   b) విశ్వనాథ రాసిన నవల మిహిరకులుడు
   c) విశ్వనాథ రాసిన విమర్శ ఆంధ్రప్రశస్తి
   d) విశ్వనాథ రాసిన ప్రణయకావ్యం వరలక్ష్మిత్రిశతి
   (1) a, c (2) a, b
   (3) b, c (4) c, d

---

3. విద్వాన్ విశ్వం పెన్నేటిపాటలో వున్నది
   (1) రాయలసీమ జీవన చిత్రణ (2) గోదావరి జిల్లా ఆచార వ్యవహారాల చిత్రణ
   (3) అనంతపురం స్త్రీల చిత్రణ (4) వారసత్వ తగాదాల చిత్రణ

---

4. 'ఏల పాడెనింక యమునా కల్యాణి నా లీలా మాధవుడు గోపాలుడు లేడాయె' అని ఎవరు ఎవరిని గురించి రాశారు?
   (1) ఆదిభట్ల నారాయణదాసు విజయనగరం మహారాజా గురించి
   (2) దేవులపల్లి కృష్ణశాస్త్రి పిఠాపురం రాజా గురించి
   (3) శ్రీశ్రీ మహాప్రస్థానాన్ని కొంపెల్ల జగన్నాథరావుకు అంకితమిస్తూ
   (4) బసవరాజు అప్పారావు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గురించి

---

5. 'కాలధర్మానుగతమై జగత్ప్రవృత్తి మారునపుడు వాఙ్మయమును మారు నిజము....' అన్న కవి
   (1) విశ్వనాథ సత్యనారాయణ (2) రాయప్రోలు సుబ్బారావు
   (3) బసవరాజు అప్పారావు (4) వేదుల సత్యనారాయణశాస్త్రి

---

6. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | వత్సల | i) | కృష్ణశాస్త్రి |
| b) | శశికళ | ii) | నాయని సుబ్బారావు |
| c) | హృదయేశ్వరి | iii) | అడవి బాపిరాజు |
| d) | ఊర్వశి | iv) | శివశంకరశాస్త్రి |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | iii | iv | i |
| (2) | iii | iv | ii | i |
| (3) | i | ii | iii | iv |
| (4) | iv | ii | i | iii |

7. తనతో కదిలే నవ్యకవిత్వం కార్మికలోకపు కళ్యాణానికి, శ్రామికలోకపు సౌభాగ్యానికి అంకితమన్న కవి

(1) అబ్బూరి వరద రాజేశ్వరరావు (2) అబ్బూరి రామకృష్ణారావు

(3) శ్రీరంగం శ్రీనివాసరావు (4) పురిపండా అప్పలస్వామి

8. యాదవరెడ్డి, బద్దం భాస్కరరెడ్డి ఈ వర్గానికి చెందిన కవులు

(1) అనుభూతి కవులు (2) హాలిక కవులు

(3) పర్యావరణ కవులు (4) దిగంబర కవులు

9. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | గరిమెళ్ళ సత్యనారాయణ | i) | హేతువాద కవి |
| b) | గద్దర్ | ii) | దిగంబర కవి |
| c) | మహాస్వప్న | iii) | జాతీయోద్యమ కవి |
| d) | త్రిపురనేని రామస్వామి | iv) | విప్లవ కవి |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | iv | ii | i |
| (2) | iv | ii | i | iii |
| (3) | ii | i | iii | iv |
| (4) | i | iii | iv | ii |

10. సరికాని జంటను గుర్తించండి.

a) కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ నవల పేరు 'వెలుతురు పిట్టలు'

b) ఇస్మాయిల్ మహాకావ్యం 'మృత్యువృక్షం'

c) ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 'అనుభూతి గీతాల'ను పాడినవారు

d) వేగుంట మోహనప్రసాద్ రచన 'చితి చింత'

(1) a, c (2) a, b

(3) c, d (4) d, a

11. 'నవీన గుణసనాథుడు' అని ప్రశస్తి వహించిన కవి
(1) నాచనసోముడు (2) తిక్కన
(3) నన్నయ (4) పాల్కురికి సోమనాథుడు

12. 'గాథాసప్తశతి'
(1) హాలుని రచన (2) 350 కవుల రచన
(3) శర్వవర్మ రచన (4) గుణాఢ్యుని రచన

13. 'కందూరి చోడులు' ఏ కాలానికి చెందినవారు
(1) క్రీ.శ. 11-13 శతాబ్దుల మధ్యవారు (2) క్రీ.శ. 14 -15 శతాబ్దుల మధ్యవారు
(3) క్రీ.శ. 8 -10 శతాబ్దుల మధ్యవారు (4) క్రీ.శ. 6 - 8 శతాబ్దుల మధ్యవారు

14. 'వేదాది సమస్త విద్యాభ్యాస విభాసి తిక్కన సోమయాజి' అని కీర్తించింది ఎవరు?
(1) మంచన (2) కేతన (3) మారన (4) గౌరన

15. ఆముక్తమాల్యదలోని మాలదాసరి కథకు మూలం
(1) విష్ణుపురాణం (2) బ్రహ్మాండ పురాణం
(3) నాలాయిర దివ్యప్రబంధం (4) వరాహ పురాణం

16. ద్వ్యర్థి కావ్యరచనలో పింగళిసూరనకు మార్గదర్శి
(1) భారవి (2) కవిరాజు (3) మాఘుడు (4) మయూరుడు

17. తెలుగులో అలంకార శాస్త్రగ్రంథాలలో మొదటిది
(1) కావ్యాలంకార సంగ్రహము (2) కవికర్ణ రసాయనము
(3) లక్షణసార సంగ్రహము (4) కావ్యాలంకార చూడామణి

18. 'తొలికోడి (గనువిచ్చి నిలిచి మైవెంచి
జలజల ఱెక్కలు సడలించినీల్గి
గ్రక్కున (గాలాచి కంఠంబువిచ్చి
ముక్కున నీకలు సక్కొల్పి...."లోని అలంకారం?
(1) ఉపమ (2) రూపకం (3) స్వభావోక్తి (4) అతిశయోక్తి

19. "కుమారభారతి" బిరుదు కలిగినవారు
(1) పిల్లలమర్రి పినవీరభద్రుడు (2) కుమారస్వామి సోమపీఠి
(3) తెనాలి రామకృష్ణుడు (4) రామరాజభూషణుడు

20. 'శృంగార సావిత్రి ' కర్త
(1) సముఖం వెంకటకృష్ణప్ప నాయకుడు (2) విజయ రాఘవ నాయకుడు
(3) శేషం వేంకటపతి (4) రఘునాథ నాయకుడు

21. జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | కచ్ఛపి | i) | శ్రీకృష్ణుడు |
| b) | మహతి | ii) | అర్జునుడు |
| c) | పాంచజన్యం | iii) | నారదుడు |
| d) | దేవదత్తం | iv) | సరస్వతి |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | ii | iv | i | iii |
| (2) | ii | i | iii | iv |
| (3) | iv | iii | ii | i |
| (4) | iii | ii | i | iv |

22. 'అతుల పురాణాగమేతిహాసకథార్థస్మృతియుతుడు' అని శ్రీకృష్ణదేవరాయల చేత స్తుతింపబడిన కవి.

(1) నంది తిమ్మన (2) ధూర్జటి
(3) అల్లసాని పెద్దన (4) తెనాలి రామకృష్ణుడు

23. శ్రీనాథుని సత్కరించిన రాజులను అతడు పొందిన సత్కారాలను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| a) | వీరారెడ్డి | i) | దినవెచ్చం |
| b) | మైలారువిభుడు | ii) | కస్తూరిదానం |
| c) | రాయరాహుత్తుండు | iii) | హేమపాత్రాన్నభోజనం |
| d) | విస్సనమంత్రి | iv) | రత్నాంబరాలు |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | iv | i | ii |
| (2) | iv | i | ii | iii |
| (3) | i | ii | iii | iv |
| (4) | ii | iii | iv | i |

24. సరికాని జంటలను గుర్తించండి.

a) ఖాండిక్యకేశిధ్వజుల సంవాదం పండితారాధ్యచరిత్రలో కలదు
b) అయుతనియుతుల ఇతివృత్తం పాండురంగ మాహాత్మ్యంలో కలదు
c) ఉద్భటారాధ్యుని చరిత్ర ఘటికాచల మాహాత్మ్యంలో కలదు
d) నత్కీరుని కథ శ్రీకాళహస్తీశ్వర మహాత్త్యంలో కలదు

(1) b, c (2) c, d
(3) a, c (4) a, b

25. అవధానం మీద సిద్ధాంతగ్రంథం రాసిన అవధాని

(1) మేడసాని మోహన్ (2) మాడుగుల నాగఫణిశర్మ
(3) బేతవోలు రామబ్రహ్మం (4) రాళ్ళబండి కవితాప్రసాద్

26. శతకంలోని ఛందస్సు దీనివల్ల నిర్ణయింపబడుతోంది
   (1) మకుటం (2) ఆర్తి
   (3) భక్తి తత్పరత (4) కవి అభీష్టం

27. సరియైన జతలను గుర్తించండి

| | | | |
|---|---|---|---|
| a) | బొందుగయాదవదాసు | i) | ధర్మపురిరామాయణం |
| b) | చర్విరాల బాగయ్య | ii) | సుగ్రీవ విజయం |
| c) | ఆడెపు నారాయణదాసు | iii) | రామదాసు చరిత్రం |
| d) | శేషాచలకవి | iv) | చంద్రహాసచరిత్ర |

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | iii | ii | iv | i |
| (2) | iv | iii | ii | i |
| (3) | ii | i | iii | ii |
| (4) | i | iv | ii | iii |

28. సరియైన జంటలను గుర్తించండి.
   a) అర్థోపక్షేపకాలలో చూళిక అంతర్భాగం
   b) ఆశీర్నమస్క్రియాపూర్వకం నాంది
   c) అంకంలో అంతర్భాగం ప్రకరణం
   d) ప్రతిముఖసంధి ప్రహసనంలో ఉంటుంది
   (1) c, d (2) d, a (3) b, c (4) a, b

29. పుట్టపర్తి మేఘదూతం
   (1) ఆధునిక జీవనవర్ణన ప్రధానకావ్యం
   (2) కాళిదాసు మేఘసందేశానికి అనువాదం
   (3) నాలుగు ఆశ్వాసాలతో కూడిన మహాకావ్యం
   (4) మాలతి మాధవునికి చిలుకతో రాయబారం పంపడం

30. సరియైన జంటలను గుర్తించండి
   a) సింహాద్రి నారసింహశతకం వ్యాజస్తుతి శతకం
   b) సర్వేశ్వర శతకం భగవన్నివేదన శతకం
   c) దాశరథీశతకం మత్తేభశార్దూల సమన్వితం
   d) శేషప్ప నారసింహశతకం సింహాచల నరసింహస్వామిస్తోత్రయుతం
   (1) b, c (2) c, d (3) a, b (4) d, a

31. 'వడ్లగింజలు' కథా రచయిత
   (1) వేలూరి శివరామశాస్త్రి (2) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
   (3) చింతా దీక్షితులు (4) కొడవటిగంటి కుటుంబరావు

32. 'The Biographical sketches of Deccan Poets' ప్రచురితమైన సంవత్సరం
    (1) 1828 (2) 1831
    (3) 1819 (4) 1829

33. 'A forgotten chapter of Andhra history' రచయిత
    (1) సురవరం ప్రతాపరెడ్డి (2) నేలటూరి వేంకటరమణయ్య
    (3) మల్లంపల్లి సోమశేఖరశర్మ (4) పరబ్రహ్మ శాస్త్రి

34. 'తప్పెవరిది' నాటక కర్త
    (1) సుంకర సత్యనారాయణ (2) షబ్నవీసు రామారావు
    (3) పి.వి. రాజమన్నారు (4) బళ్లారి రాఘవ

35. 'అన్నమాచార్య చరిత్ర పీఠిక'ను కూర్చినది
    (1) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ (2) వేటూరి ఆనందమూర్తి
    (3) సాధు సుబ్రహ్మణ్యం (4) వేటూరి ప్రభాకరశాస్త్రి

36. 'హృదయ శల్యం' కథారచయిత
    (1) మాడపాటి హనుమంతరావు (2) కొమర్రాజు లక్ష్మణరావు
    (3) లోకమలహరి (4) భాగ్యరెడ్డి వర్మ

37. 'తేనెసోక నోరుతీయన యగురీతిఁ....'
    కవిత్వం రచించాలని చెప్పిన కవయిత్రి
    (1) తాళ్లపాక తిమ్మక్క (2) రంగాజమ్మ
    (3) మొల్ల (4) ముద్దుపళని

38. 'ఆంధ్ర శబ్ద చింతామణి'కి వాఖ్యానం రచించిన వారిలో మొదటివారు
    (1) అప్పకవి (2) లింగమగుంట తిమ్మకవి
    (3) అహోబల పండితుడు (4) ఎలకూచి బాలసరస్వతి

39. ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి వాక్యానికి ఉండదగిన లక్షణాలు అని ప్రతిపాదించినది
    (1) తర్కసంగ్రహం (2) మహాభాష్యం
    (3) పాణినీయం (4) నిరుక్తం

40. ప్రక్రియాపరమైన సాహిత్యచరిత్రను రూపొందించిన తొలి సాహిత్య చరిత్రకారుడు
    (1) జి.వి. సుబ్రహ్మణ్యం (2) ఆరుద్ర
    (3) 'కవిత్వవేది' వేంకటనారాయణరావు (4) కందుకూరి వీరేశలింగం పంతులు

41. మౌఖిక, లిఖిత సాహిత్యాల సమ్మేళనంగా సాహిత్య వికాసాన్ని విశ్లేషించినది
    (1) ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి (2) వెల్చేరు నారాయణరావు
    (3) జి. నాగయ్య (4) సుంకిరెడ్డి నారాయణరెడ్డి

42. "నిజానికి నాది నవ్వుకాదు
నేను అనునిత్యం
అతి సునాయాసంగా దిగమింగే ఆర్తనాదం" అన్నకవి
(1) తిలక్ (2) ఉమర్‌అలీషా కవి
(3) అఫ్సర్ (4) ఖాదర్‌మొహియుద్దీన్

43. 'యజ్ఞం' కథలోని వస్తువు
(1) నగర నాగరికతపై ఆక్షేపణ (2) ప్రభుత్వ నిర్బంధాలపై నిరసన
(3) ఆధునిక అభివృద్ధిపై ఆక్షేపణ (4) పాలనలోని అవకతవకలపై నిరసన

44. 'నా భూమి దొంగిలించాక
నాకళ్లని తొక్కిపట్టాక
నా చుట్టూ నిషిద్ధకుడ్యాలు నిలబెట్టాక
ఇక నాకు ప్రతిభ ఎక్కడిది'- అన్నకవి
(1) గూడ అంజయ్య (2) గోరటి వెంకన్న
(3) ఎండ్లూరి సుధాకర్ (4) తైదల అంజయ్య

45. 'జిగిరి' నవలలోని వస్తువు
(1) కోతిని ఆడించేవారి జీవితం (2) ఎలుగుబంటిని ఆడించేవారి జీవితం
(3) గంగిరెద్దులను ఆడించేవారి జీవితం (4) చిలుకజోస్యం వారి జీవితం

46. 'జగడం' నవలా రచయిత
(1) బోయ జంగయ్య (2) అల్లం రాజయ్య
(3) కాలువ మల్లయ్య (4) అంపశయ్య నవీన్

47. 'పిండీకృత శాటి' కథలోని వస్తువు
(1) దళిత జీవన చిత్రణ (2) సంచార జీవన చిత్రణ
(3) కుమ్మరి జీవన చిత్రణ (4) రజకుల జీవన చిత్రణ

48. 'బురదలోనే ఉంటున్నా తగ్గదు పద్మం విలువ' అని ప్రకటించిన కవి
(1) కాళోజి (2) దాశరథి
(3) డా.సి. నారాయణరెడ్డి (4) వానమామలై వరదాచార్యులు

49. "చిన్నప్పుడే" కథా రచయిత
(1) పొట్లపల్లి రామారావు (2) వట్టికోట ఆళ్వారుస్వామి
(3) కరుణకుమార (4) తాడి నాగమ్మ

50. 'ఐదుమాసములు యిరువది దినములు' రచయిత
(1) సురవరం ప్రతాపరెడ్డి (2) కాంచనపల్లి చినవెంకటరామారావు
(3) బసవరాజు వేంకటరాజ్యలక్ష్మి (4) కనుపర్తి వరలక్ష్మమ్మ

51. 'ఏనుగులు' పదంలో 'లు'
(1) నైఘంటుకార్థం (2) వ్యాకరణార్థం
(3) పదసంహిత (4) శ్రుతి

52. 'ఏమేమి'లోని సంధి
(1) ఆమ్రేడిత సంధి (2) ఇకార సంధి
(3) యడాగమం (4) త్రిక సంధి

53. శుండాలం పదానికి పర్యాయపదం
(1) తురంగం (2) భుజంగం (3) కురంగం (4) మాతంగం

54. పల్నాటి వీరచరిత్ర, కుమారరాముని కథలు సేకరించినవారు
(1) సి.పి. బ్రౌన్ (2) చార్లెస్ ఇగోవర్
(3) జె. ఎ. బోయల్ (4) కెప్టెన్ ఎం. డబ్ల్యూకార్

55. 'జానపద సాహిత్యంలో పురాగాథల' గురించి పరిశోధించి డాక్టరేటు పొందినవారు
(1) గోపులింగారెడ్డి (2) నాయని కృష్ణకుమారి
(3) కె. సుమతి (4) రావి ప్రేమలత

56. నాగపంచమిని రాయలసీమలో ఈ పండుగగా జరుపుతారు
(1) తండ్రీకొడుకుల పండుగ (2) తల్లీబిడ్డల పండుగ
(3) అన్నాచెల్లెళ్ళ పండుగ (4) తాతామనవళ్ళ పండుగ

57. జాంబపురాణం చెప్పేవారు
(1) డక్కలివారు (2) రుంజలు
(3) చిందు భాగోతులు (4) విప్ర వినోదులు

ఈ క్రింది గద్యభాగాన్ని చదివి **58** నుండి **62** వరకు సమాధానాలు గుర్తించండి.

తెలుగు వ్యాససౌధానికి మూలపురుషులు కందుకూరి వీరేశలింగం, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు, పానుగంటి లక్ష్మీనరసింహరావు. అయితే ఆద్యులు మాత్రం సామినేని ముద్దునరసింహం. ఆయన 1862లో రాసిన హితసూచని తొలి తెలుగు వ్యాససంకలనం. ఆయన తన వ్యాసాలను 'ప్రమేయం' అని పిలిచారు. కందుకూరి వివేకవర్ధని పత్రికలో సంఘసంస్కరణకు సంబంధించి దాదాపు రెండు వందల వ్యాసాలు రాశారు. ఇవి మౌఖిక లిఖిత రూప లక్షణాలు పొదువుకొని వుంటాయి. కందుకూరి తన వ్యాసాలను 'ఉపన్యాసా'లని వ్యవహరించారు. గిడుగురామ్మూర్తి వ్యావహారిక భాషాసమర్థనకు వ్యాసాస్త్రాన్ని వినియోగించారు. గురజాడ అప్పారావు 'వ్యాస'నామాన్ని బాగా వాడి ప్రాచుర్యం కల్పించారు. పానుగంటి సాక్షివ్యాసాలు సువర్ణలేఖ పత్రికలో 1913లో, 1920లో ఆంధ్రపత్రికలో ధారావాహికగా వచ్చాయి.

58. వివేకవర్ధనిలో వ్యాసాలు రాసినవారు
(1) రామానుజ జియ్యర్ (2) వీరేశలింగం
(3) చిన్నయసూరి (4) వెంకటరత్నం

59. సువర్ణలేఖ పత్రికలో వ్యాసాలు రాసినవారు
(1) పానుగంటి లక్ష్మీనరసింహారావు (2) గురజాడ అప్పారావు
(3) రాయసం వెంకటశివుడు (4) నాళం కృష్ణారావు

60. వ్యాసనామానికి ప్రాచుర్యం కల్పించినవారు
(1) రఘుపతి వెంకటరత్నం నాయుడు (2) ముద్దు నరసింహంనాయుడు
(3) అప్పారావు (4) లక్ష్మీనరసింహారావు

61. 'హితసూచని' వచ్చిన సంవత్సరం.
(1) 1862 (2) 1873 (3) 1837 (4) 1826

62. కందుకూరి దృష్టిలో 'ఉపన్యాసం' అనగానేమి?
(1) వ్యాసం (2) ప్రసంగం
(3) పఠనం (4) శ్రవణం

ఈ పద్యన్ని చదివి **63-67** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

63. "త్రిజగన్మోహన నీలకాంతి తనువుద్దీపింపఁబ్రాభాతనీ
రజబంధు ప్రభమైన చేలముపయిన్ రంజిల్ల నీలాలక
వ్రజ సంయుక్త ముఖారవింద మతిసేవ్యంబై విజృంభింప మా
విజయుం జేరెడు వన్నెకాడు మదినావేశించు నెల్లప్పుడున్"
పై పద్య రచయిత
(1) నన్నయ (2) తిక్కన
(3) పోతన (4) ఎర్రాప్రెగడ

64. ఏ సందర్భంలో రచితమైన పద్యం
(1) శ్రీకృష్ణుడి గొప్పదనాన్ని భీష్ముడు వర్ణించే సందర్భం
(2) శ్రీకృష్ణుడి ఔన్నత్యాన్ని ద్రౌపది కీర్తించే సందర్భం
(3) శ్రీకృష్ణుడి వైశిష్ట్యాన్ని గూర్చి ధర్మరాజు వివరించే సందర్భం
(4) శ్రీకృష్ణుడి ఔదార్యాన్ని గురించి కుంతి విశదపరిచే సందర్భం

65. "ప్రభాత నీరజ బంధుప్రభమైన చేలము" అంటే
(1) తేజోవంతమైన సుదర్శన చక్రం (2) ప్రకాశమానమైన కిరీటం
(3) సూర్యకాంతి వంటి కాంతి గలిగిన వస్త్రం (4) పద్మం వంటి కాంతి గల్గిన వస్త్రం

66. ఈ పద్యంలోని వక్రత
(1) విశేషణ వక్రత (2) వర్ణవిన్యాస వక్రత
(3) ప్రబంధ వక్రత (4) ప్రకరణ వక్రత

67. 'ముఖారవిందం'
   (1) బహువ్రీహి (2) ఉపమానోత్తరపద కర్మధారయం
   (3) విశేషణ పూర్వపద కర్మధారయం (4) రూపకం

68. సరియైన వాటిని గుర్తించండి.
   a) మహైక, మానవ సంగీతం రాసినవారు కవిరాజమూర్తి
   b) భూమిక, నడకనాతల్లి రాసినవారు సి.నారాయణరెడ్డి
   c) స్టాలిన్ అస్తమయం, చెట్టు నా ఆదర్శం రాసినవారు కరుణశ్రీ
   d) ఋతుఘోష, ఆముక్త రాసినవారు సంపత్కుమార
   (1) b, c (2) a, c (3) a, b (4) c, d

69. నా గొడవ, సర్పయాగం రాసినవారు
   (1) కాళోజి, రెంటాల గోపాలకృష్ణ (2) ఆవంత్స సోమసుందర్, పొట్లపల్లి రామారావు
   (3) రెంటాల గోపాలకృష్ణ, కాళోజి (4) కాళోజి, గంగినేని వెంకటేశ్వరరావు

70. కేంద్రసాహిత్య అకాడమి పురస్కారం పొందిన ఎన్.గోపి కావ్యం
   (1) జలగీతం (2) తంగేడుపూలు
   (3) ఎండపొడ (4) కాలాన్ని నిద్రపోనివ్వను

71. జతపరచండి.
   a) మోహనా ఓ మోహనా i) కథలు
   b) తన మార్గం ii) నవల
   c) కాలరేఖ iii) విమర్శ
   d) కాలరేఖలు iv) కవిత

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | i | iii | ii | iv |
| (2) | iv | i | iii | ii |
| (3) | iii | ii | iv | i |
| (4) | ii | iv | i | iii |

72. 'అబలా జీవితం' పేరుతో మరాఠి నవలను తెలిగించినవారు
   (1) రాచమల్లు రామచంద్రా రెడ్డి (2) అంబల్ల జనార్ధన్
   (3) ఎన్. భక్తవత్సల రెడ్డి (4) పాములపర్తి వెంకటనర్సింహరావు

73. 'సర్గబంధో మహాకావ్యం' అన్న ఆలంకారికుడు
   (1) భామహుడు (2) దండి (3) ధనుంజయుడు (4) రాజశేఖరుడు

74. 'సద్యోయౌవనం' అంటే
(1) ప్రయోగబాహుళ్యంలో విస్తరించడం
(2) పుట్టుకతో యౌవనాన్ని కలిగి ఉండడం
(3) సదృఢంగా జన్మించడం
(4) అల్పమైన జీవితాన్ని కలిగి ఉండడం

75. 'వాక్య విన్యాస వక్రత' అనగా
(1) పద్యంలోని అలంకార విశేషం
(2) వాక్యంలో ప్రతిపాద్యమైన అర్థవిశేషం
(3) వ్యాకరణ విశేషం
(4) ధ్వని విశేషం

76. క్రింది వాక్యాలను జతపరచండి.

a) "వాక్యం రసాత్మకం కావ్యం" — I) దండి
b) "అదోషౌ సగుణౌ సాలంకారేచ శబ్దార్థే కావ్యమ్" — II) అప్పయ్య దీక్షితులు
c) "ఉపమైకా శైలూషీ సంప్రాప్తా చిత్రభూమికా భేదాన్" — III) విశ్వనాథ కవిరాజు
d) "స్వభావోక్తిర్వక్రోక్తిశ్చేతి వాఙ్మయమ్" — IV) హేమచంద్రుడు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | III | IV | II | I |
| (2) | IV | III | I | II |
| (3) | III | I | IV | II |
| (4) | I | III | II | IV |

77. "ఆవగింజంత బూది మైనలదికొనిన
వెలది! గుమ్మడికాయంత వెట్టిపుట్టు"లోని ఔచిత్యం
(1) భాషౌచిత్యం
(2) స్వభావౌచిత్యం
(3) జాతీయౌచిత్యం
(4) వృత్తౌచిత్యం

78. తెలుగు సంస్కృత భాషాజన్యంకాదని ప్రతిపాదించినది
(1) కాంబెల్
(2) రాబర్ట్ కాల్డ్‌వెల్
(3) విలియంబ్రౌన్
(4) W.H. ఆడెన్

79. 'దీపశిఖ కాళిదాసు' అన్న గౌరవం కాళిదాసుకు ఏకావ్యంలోని శ్లోకంవల్ల కలిగింది.
(1) మాళవికాగ్నిమిత్రం
(2) కుమార సంభవం
(3) మేఘసందేశం
(4) రఘువంశం

80. 'సౌందరనందం'లో వర్ణితమైన అంశం
(1) సుందర నందనవనానికి సంబంధించి
(2) సౌందర్యోపేతుడైన బుద్ధుడు విహరించిన నందనం గురించి
(3) సుందర పర్వతానికి సంబంధించిన ప్రతీకలను గురించి
(4) 'నందుడు', 'సుందరి'లకు సంబంధించిన కథ

81. 'ఈహామృగం' అనే రూపక లక్షణం
(1) ఏకాంకిక, సుప్రసిద్ధ కథ (2) ఏకాంకిక, ద్విపాత్రలు
(3) నాలుగు అంకాలు, ప్రసిద్ధాప్రసిద్ధ కథ (4) ఆరు అంకాలు, పన్నెండు నాయకపాత్రలు

82. 'ఆంధ్ర పండిత భిషక్కుల భాషాభేషజం'లో భిషక్కుడంటే
(1) భాషాపండితుడు (2) వైద్యుడు
(3) మహాకవి (4) శాస్త్రజ్ఞాన మెరిగినవాడు

83. 'ఏ' ద్రవిడియన్ ఎటిమలాజికల్ డిక్షనరీ' తయారుచేసినవారు
(1) ఎ.డి. కెంబెల్, సిపిబ్రౌన్ (2) ఫ్రాన్సిస్ వైట్ ఎలిస్, ఎ.డి. కాంబెల్
(3) డెనిస్‌డి, డి.ఎస్. బ్రే (4) టి.బరో, ఎం.బి. ఎమినో

84. చంద్రగుప్తమౌర్యుని కాలంనాటి రాయబారి
(1) మార్కొపోలో (2) మెగస్తనీస్
(3) హ్యూమన్‌త్సాంగ్ (4) అబ్దుల్ రజాక్

85. వరాహమిహిరుని రచన
(1) బృహత్సంహిత (2) విద్ధసాల భంజిక
(3) జాతక భూగోళం (4) సంస్కృత మణిమంజరి

86. 'అంధాపథీయోగామోవిరిపరమ్' అనే వాక్యమున్న శాసనం
(1) నందంపూడి శాసనం (2) అద్దంకి పండరంగని శాసనం
(3) మల్లిదేవనందివర్మ దానశాసనం (4) శివస్కంధవర్మ మైదవోలు శాసనం

87. నందంపూడి శాసనం వేయించినవారు
(1) రాజరాజ నరేంద్రుడు (2) నారాయణభట్టు
(3) నన్నయభట్టు (4) విమలాదిత్యుడు

88. 'ప్రాఁదెనుఁగుఁగమ్మ' వ్యాసకర్త
(1) కొక్కొండ వెంకటరత్నం (2) సామినేని ముద్దుకృష్ణ
(3) గిడుగు రామమూర్తి పంతులు (4) కందుకూరి వీరేశలింగం

89. సరికాని జంటలను గుర్తించండి
a) జయంతి రామయ్య గ్రాంథికభాషను సమర్థించాడు
b) వేదం వెంకటరామశాస్త్రి నైషధసర్వంకష వ్యాఖ్యను వ్యావహారికభాషలో రాశాడు
c) చిన్నయసూరి నీతిచంద్రికను 1866లో రచించాడు
d) కొక్కొండ వెంకటరత్నం ప్రసన్నరాఘవనాటకం రాశారు
(1) a, b (2) b, d (3) b, c (4) c, a

90. తెలంగాణ జిల్లాలు ఎక్కువగా ఈ భాషామండలంలో ఉంటాయి.
(1) మధ్య మండలం (2) దక్షిణ మండలం
(3) పూర్వ మండలం (4) ఉత్తర మండలం

91. 'వరినారు' అనే అర్థంలో వాడే 'తుకం' పదం ఈ భాషకు చెందింది.
(1) కన్నడ (2) మరాఠీ (3) ఉర్దూ (4) ప్రాకృతం

92. తెలుగు అకాడమీ ఏర్పడిన తేది
(1) 1962 ఆగస్టు 9 (2) 1964 సెప్టెంబర్ 5
(3) 1968 జులై 10 (4) 1968 ఆగస్టు 6

93. ఇ, టి, తి వర్ణములు
(1) ప్రాతిపదికలు (2) ఔపవిభక్తికాలు
(3) ఇగాగమానికి ఉపకరించు వర్ణములు (4) ఇంప్వంతములు

94. 'ఆంధ్రపద నిధానము' కర్త
(1) తూము రామదాసకవి (2) కళ్లేపల్లి వరాహనృసింహకవి
(3) రావిపాటి గురుమూర్తి (4) దువ్వూరి వేంకటరమణశాస్త్రి

95. 'చూడక, రాక, వినక, తినక' లాంటి పదాలను వ్యాకరణ పరిభాషలో ఏమంటారు?
(1) వ్యతిరేక ధాతుజ విశేషణం (2) తద్ధర్మధాతుజ విశేషణం
(3) భూతధాతుజ విశేషణం (4) వ్యతిరేక క్త్వార్థకాలు

96. తెలుగులో మహాప్రాణోచ్చారణకు అర్థభేదక సామర్థ్యం
(1) ఉంది (2) లేదు
(3) సందర్భాన్నిబట్టి మారుతుంది (4) ఏ సందర్భంలోనూ అర్థంలో మార్పురాదు

97. 'యౌగికము' అనగా
(1) వ్యుత్పత్త్యర్థమును మాత్రమే చెప్పడం
(2) వ్యుత్పత్తితో సంబంధంలేని అర్థాన్ని చెప్పడం
(3) రూఢ్యర్థానికి ప్రాధాన్యమిచ్చి చెప్పడం
(4) వ్యుత్పత్తి, రూఢ్యర్థాలకు సమప్రాధాన్యమిచ్చి అర్థవివరణ చేయడం

98. "ఎగుభుజమ్ములవాడు మృగరాజు మధ్యంబుఁ
బుడికిపుచ్చుకొను నెన్నడుము వాడు" ఈ పద్యంలోని ఛందస్సు
(1) ద్విపద (2) సీసం (3) మంజరీ ద్విపద (4) తేటగీతి

99. 'సంకేత పదకోశము' కర్త
(1) చెలమచెర్ల రంగాచార్యులు (2) బూదరాజు రాధాకృష్ణ
(3) రవ్వా శ్రీహరి (4) అమరేశం రాజేశ్వర శర్మ

100. ఒక పదంలో రెండు ధ్వనులు పరస్పరం స్థానం మార్చుకోవడం
(1) వర్ణాధిక్యం (2) వర్ణవిభేదనం
(3) వర్ణసమీకరణం (4) వర్ణవ్యత్యయం

## SPACE FOR ROUGH WORK